అధ్యయనాలకు నల్లగొండ చక్కని వేదిక

● ప్రొబేషనరీ అధికారుల సమావేశంలో కలెక్టర్ నారాయణరెడ్డి

ట్రైనీ అధికారులతో కలెక్టర్, అదనపు కలెక్టర్లు, అధికారులు

నల్లగొండ, అక్టోబర్ 21: రాష్ట్రంలోనే నల్లగొండ అతి పెద్ద జిల్లా కావటంతో అభివృద్ధి, సంక్షేమ పథకాల అధ్యాయనాలకు చక్కని వేదికగా ఉందని కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. సోమవారం డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ద్వారా జిల్లాకు కేటాయించిన 21 మంది ఆల్ ఇండియా సర్వీసెస్, సెంట్రల్ సర్వీసెస్ ప్రొబేషనరీ అధికారుల బృందం జిల్లా కేంద్రానికి వచ్చింది. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ వారితో సమావేశమై మాట్లాడారు. జిల్లాలో ప్రొబేషనరీ అధికారులు అన్ని విధాలుగా అధ్యయనం చేయవచ్చని, వారికి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. డీఏఓ శ్రవణ్‌కుమార్, ఉద్యానవన శాఖ డీడీ సాయిబాబు వ్యవసాయం, ఉద్యాన పంటలపై వివరించారు. బృందంలో ఐఏఎస్, ఐపీఎస్, పోస్టల్ అధికారులు ఉండగా వారు ఈ నెల 24 వరకు పీఏపల్లి మండలం రంగారెడ్డి గూడెం, చింతపల్లి మండలం జర్పుల తండా, దేవరకొండ మండలం కర్నాటిపల్లి, కొండమల్లేపల్లి మండలం ఇస్లావత్ తండా గ్రామాల్లో, 25న ఆయా మండలాల్లోని మేజర్ గ్రామ పంచాయతీల్లో, 26,27న దేవరకొండ, నాగార్జునసాగర్ మున్సిపాలిటీల్లో అధ్యయనం చేస్తారని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఇండస్ట్రియల్ జీఎం కోటేశ్వర్‌రావు, హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

అనంతరం గ్రీవెన్స్‌లో భాగంగా కలెక్టర్ పలువురి నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.

ప్రతి ఫిర్యాదుదారుడికి భరోసా కల్పించాలి

● ఎస్పీ శరత్‌చంద్ర పవార్

బాధితుడితో మాట్లాడుతున్న ఎస్పీ

నీలగిరి, అక్టోబర్ 21: పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి బాధితులకు న్యాయం చేస్తామని నమ్మకం, భరోసా కల్పించాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే బాధితుల నుంచి వినతులు స్వీకరించారు. సుమారు 25 ఫిర్యాదులు రాగా వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్లకు పంపించి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. గ్రీవెన్స్‌లో భార్యాభర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యలపై ఫిర్యాదుల వచ్చినట్లు తెలిపారు.

అధ్యాపకులంతా వర్సిటీ క్వార్టర్లలో ఉండాలి

● న్యాక్ ఏ గ్రేడ్ లక్ష్యంగా పనిచేయాలి : ఎంజీయూ వీసీ అల్తాఫ్ హుస్సేన్


సమావేశంలో మాట్లాడుతున్న ఎంజీయూ వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్

రామగిరి, అక్టోబర్ 21: మహాత్మాగాంధీ యూనివర్సిటీలో స్టాఫ్ కోసం నిర్మించిన క్వార్టర్స్‌ను అధ్యాపకులకు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని, వారం తా క్వార్టర్స్‌లోనే ఉండాలని ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ సూచించారు. వర్సిటీలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులు, అధ్యాపకులు, సిబ్బందితో సోమవారం మధ్యాహ్నం ఎంజీయూ ఆర్ట్స్ కళాశాల సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్సిటీ న్యాక్ గ్రేడ్ సాధన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అధ్యాపకులు సమయ పాలన పాటించాలని, బోధనతోపాటు పరిశోధనలపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంచాలన్నారు. అన్ని విభాగాల్లో విద్యార్థుల హాజరు శాతం ఉన్నత విద్యామండలి నిబంధనలమేరకు 75 శాతం ఉండాలన్నారు. గతంలో మాదిరిగానే విద్యార్థులకు బయోమెట్రిక్ హాజరు విధానం అమలు చేస్తామని స్పష్టం చేశారు.

సమావేశంలో ఎంజీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ అల్వాల రవి, ఓఎస్‌డీ కొప్పుల అంజిరెడ్డి, సీఓఈ ఉపేందర్‌రెడ్డి, అసిస్టెంట్ సీఈఓ లక్ష్మీప్రభ, హాస్టల్స్ డైరెక్టర్ దోమల రమేశ్, ఐక్యూఏసీ డైరెక్టర్ మిర్యాల రమేశ్, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ఆకుల రవి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేట్ పి.మద్దిలేటి, స్పోర్ట్స్ బోర్డు డైరెక్టర్ హరిశేకుమార్, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ మారం వెంకటరమణారెడ్డి, సుధారాణి, అరుణప్రియ, ప్రేమ్‌సాగర్ పాల్గొన్నారు.

సాధారణ ప్రసవాలు పెంచేందుకు కృషి చేయాలి

● డీఎంహెచ్ఓ శ్రీనివాస్

మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ శ్రీనివాస్

నీలగిరి, అక్టోబర్ 21 : జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని, గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చేలా కృషి చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్ఓ కార్యాలయంలో దేవరకొండ సబ్ డివిజన్ వైద్యారోగ్యశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో గర్భిణులకు వైద్యసలహాలు అందించాలన్నారు. సీజనల్ వ్యాధులపై పీహెచ్‌సీల వారీగా సమీక్షించారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ కేశ రవి, పోగ్రామ్ అధికారులు, మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలి

● సీడీపీఓ తూముల నిర్మల

నీలగిరి, అక్టోబర్ 21 : అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా అయ్యే పౌష్టికాహారం విషయంలో జాగ్రత్త వహించాలని, చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని సీడీపీఓ తూముల నిర్మల సూచించారు. నల్లగొండ పట్టణంలోని ప్యార్సాబాగ్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం తనిఖీ చేశారు. చిన్నారులతో మాట్లాడి వారు నేర్చుకుంటున్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రీస్కూల్‌కు చిన్నారులు వచ్చేలా చూడాలన్నారు. ఆమె వెంట సూపర్‌వైజర్ జయమ్మ, అంగన్‌వాడీ టీచర్ నస్రీన్ సిబ్బంది ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

SSC సర్టిఫికెట్ పోయినది
మచ్చ అనిత, S/o. సైదులు, నాకు సంబంధించిన ఒరిజినల్ SSC సర్టిఫికెట్ LB నగర్ నుండి గడ్డిపల్లికి బస్సులో ప్రయాణిస్తుండగా పోయినది దొరికినవారు సంప్రదించగలరు.
సంప్ర॥ 9177845001

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777636
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపులి: 9182777630

పోలీస్ అమరులకు ఘన నివాళి

● శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు సేవలు, త్యాగాలు గొప్పవి : కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్, ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

సూర్యాపేటలో పోలీసు అమరుల స్తూపానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

సూర్యాపేటలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 21 : శాంతి భద్రతల రక్షణ, సమాజంలో శాంతి నెలకొల్పడంలో యూనిఫామ్ ఫోర్స్, పోలీసు సిబ్బంది, కేంద్ర బలగాలు, జవానులు నిత్యం పని చేస్తున్నారని వారి సేవలు గొప్పవని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో పోలీసు అమరవీరుల స్తూపం వద్ద ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్‌తో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శాంతి భద్రతలను కాపాడుతూ విధి నిర్వహణలో పోలీసు జవాన్లు అమరులవుతున్నారన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలు వెల కట్టలేనివని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. శాంతియుత సమాజ స్థాపనలో అందరూ కలిసి ముందుకు రావాలన్నారు. ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ మాట్లాడుతూ ప్రజలు సంతోషంగా ఉండడానికి పోలీసు అమరవీరుల త్యాగఫలితమేనన్నారు. ప్రభుత్వ సహాయంతో శాంతి భద్రతలను కాపాడడంలో పోలీసులు అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం కలెక్టర్, ఎస్పీలు కలిసి పోలీసు అమరుల కుటుంబ సభ్యులకు వారి త్యాగాలకు గుర్తుగా జ్ఞాపికలను అందజేశారు. ఈ సంవత్సరం దేశంలో 214మంది పోలీసు సిబ్బంది, జవాన్లు అమరులయ్యారని అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు తెలిపారు. పోలీసు కళాబృందం సభ్యులు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ పాటలను పాడారు.

కొవ్వొత్తుల ర్యాలీ

అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం రాత్రి పోలీసులు సూర్యాపేట జిల్లా కేంద్రంలో పూల సెంటర్ నుంచి కల్నల్ సంతోష్‌బాబు చౌరస్తా వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ లక్ష్మీనాయక్, ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, ఏఆర్ అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి, డీఎస్పీలు రవి, శ్రీనివాస్, ఏఆర్ డీఎస్పీ నరసింహాచారి, ఏఓ మంజు భార్గవి, సీఐలు వీర రాఘవరావు, రాజశేఖర్, సురేందర్‌రెడ్డి, శ్రీను, రఘువీర్‌రెడ్డి, రామకృష్ణ, రజితారెడ్డి, రాము, లక్ష్మీనారాయణ, శివకుమార్, ఆర్ ఐలు నారాయణరాజు, నరసింహ, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సంక్షేమ సంఘం సభ్యుడు వెంకన్న, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : ప్రజా రక్షణలో పోలీసుల పాత్ర కీలకమైందని ఎస్ఐ చలికంటి నరేశ్ అన్నారు. గరిడేపల్లిలో సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని కోదాడ మిర్యాలగూడ ప్రధాన రహదారిపై విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. పోలీస్ సిబ్బంది లక్ష్మీనారాయణ, నగేశ్, మల్లికార్జున్, సైదులు, అచ్చయ్య, పాతకోటి లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకట నర్సిరెడ్డి, రామాంజనేయులు, కాశయ్య తదితరులున్నారు.

హుజూర్‌నగర్ : పోలీస్ అమరవీరుల సేవలు మరువలేనివని హుజూర్‌నగర్ ఎస్ఐ ముత్తయ్య అన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పోలీస్‌స్టేషన్ నుంచి ఇందిరాచౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులతో మానవహారం చేయించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, గెల్లి రవి, ఏఎస్ఐ బలరాం రెడ్డి, రమేశ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నడిగూడెం : పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మహేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్‌లో సోమవారం పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా వారికి నివాళులర్పించారు. పాఠశాల కరస్పాండెంట్ బుస్సా మహేశ్, ప్రిన్సిపాల్ సులోచన మాట్లాడుతూ సమాజం కోసం పోలీసులు ప్రాణాలు పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయులు, వీరయ్య, సైదులు, హర్ష, రాంబాబు, రజియా, నాగమణి, వీరకుమారి, దీనజ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌లో శాంతిస్తూపం వద్ద పోలీస్ అమరవీరులకు నివాళులర్పిస్తున్న పోలీసులు

గరిడేపల్లి : ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్ఐ చలికంటి నరేశ్

శంభులింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు

ప్రత్యేకాలంకరణలో శంభులింగేశ్వరుడు

మేళ్లచెర్వు, అక్టోబర్ 21 : స్థానిక స్వయం భూ శంభులింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామున పంచామృత అభిషేకాలు, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి కంకుమ పూజల అనంతరం స్వామివారిని అర్చకులు కొంకపాక శివవిష్ణువర్ధన్ శర్మ, ధనుంజయశర్మ పూలతో అలంకరించారు. ఈ సందర్భంగా దాతల ఆర్థిక సహకారంతో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ చదువుకు ఆర్థిక ఇబ్బందులు

దాతలు సహకరించాలని విద్యార్థిని తల్లిదండ్రుల వేడుకోలు

తల్లిండ్రులతో అనూష

నూతనకల్, అక్టోబర్ 21 : పేద దళిత కుటుంబంలో జన్మించిన విద్యార్థిని ఎంబీబీఎస్ సీటు సాధించింది. కానీ చదువడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నూతనకల్ మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన దంతాల ఎల్లయ్య, ఉప్పలమ్మ దంపతులకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు. రెండో కుమార్తె అనూష నీట్‌లో ఆల్ఇండియాలో 3 లక్షల ర్యాంకు రాగా కౌన్సెలింగ్‌లో ఎంబీబీఎస్ సీటు సాధించింది. నిరుపేద కుటుంబం కావడంతో చదువులకు అయ్యే ఖర్చులు ఎక్కడి నుంచి తేవాలని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. రెక్కడితే గానీ డొక్కాడని కుటుంబంలో జన్మించిన ఆ చదువుల తల్లి విద్యకు అయ్యే ఖర్చుకు దాతలు ముందుకు రావాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. సాయం చేసే దాతలు 9676793580 నంబర్‌కు ఫోన్ పే, గూగుల్ పే చేయాలని వేడుకుంటున్నారు.

గంజాయి, మాదక ద్రవ్యాల నివారణపై కళాజాత

మద్దిరాల : గుమ్మడవెల్లిలో కళాజాత ప్రదర్శన

మద్దిరాల, అక్టోబర్ 21 : మండలంలోని గుమ్మడవెల్లిలో గంజాయి, మాదకద్రవ్యాల నివారణపై సోమవారం కళాజాత నిర్వహించారు. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు పిల్లల అలవాట్లను ఎల్లప్పుడూ గమనిస్తూ ఉండాలని పాటల రూపంలో వివరించారు. కళాకారులు ఈర్ల సైదులు, వెన్నెల నాగరాజు, శంకర్, ఉదయ్, వేణు, శ్రీకాంత్, ఉపేందర్, మంజుల, స్రవంతి, శిరీష, రాధ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలని..

గరిడేపల్లి : ప్రజా సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రజా కళాకారుడు బాదె నర్సయ్య అన్నారు. మండలంలోని కీతవారిగూడెంలో సోమవారం ఆయన కళాబృందంతో ప్రజా సమస్యలపై కళాజాతర నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు, హాస్పిటళ్లు చేస్తున్న మోసాలు, నకిలీ పురుగు మందులతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

దక్కన్‌లో భద్రతా వారోత్సవాలు

దక్కన్ ఫ్యాక్టరీలో భద్రతా ప్రమాణం చేస్తున్న సిబ్బంది

పాలకవీడు, అక్టోబర్21 : మండలంలోని భవానీపురం దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో సోమవారం 39వ భద్రతా వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రతా పరిరక్షణ ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో దక్కన్ వైస్ ప్రెసిడెంట్ ఎన్.శ్రీనివాస్‌రాజు, సీజీఎం నాగమల్లేశ్వర్ రావు, దక్కన్ ప్రతినిధులు, కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి : సీపీఎం

మాట్లాడుతున్న అనంత ప్రకాశ్

పాలకవీడు, అక్టోబర్ 21 : కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సీపీఎం మండల కార్యదర్శి అనంత ప్రకాశ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు వెంటనే పెట్టుబడి సాయం రైతు భరోసా అందించాలని, ఆరు గ్యారెంటీలను ఎప్పుడు అమలు చేస్తారో నిర్దిష్ట కాలపరిమితి ప్రజలకు చెప్పాలని అన్నారు. 57 సంవత్సరాల లోపు మహిళలకు రూ.2,500, రూ.4 వేల రూపాయల పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. సీపీఎం నాయకులు మట్టేశ్, కాశయ్య, ఏసురత్నం పాల్గొన్నారు.

రేషన్ డీలర్ సస్పెన్షన్

తిరుమలగిరి, అక్టోబర్ 21 : మండల కేంద్రంలోని రెండో నంబర్ దుకాణం రేషన్ డీలర్‌ను సస్పెండ్ చేశారు. స్టాకులో 5 క్వింటాళ్ల రేషన్ బియ్యం వ్యత్యాసం చూపించటంతో సోమవారం డీటీసీఎస్ ఇన్‌చార్జి విజయ్ శేఖర్ సస్పెండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమంగా తరలించినా, లబ్ధిదారుల నుంచి కొనుగోలు చేసినా చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు.

తిరుమలగిరి మార్కెట్‌కు భారీగా వరి ధాన్యం

తిరుమలగిరి, అక్టోబర్ 21 : తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌కు సోమవారం భారీగా వరి ధాన్యం వచ్చింది. రెండు రోజులు మార్కెట్‌కు సెలవులు ఉండటంతో 200 మంది రైతులు మార్కెట్‌కు 10,692 బస్తాల ధాన్యం తెచ్చారు. ఐఆర్ రకం ధాన్యం గరిష్ఠ ధర క్వింటాకు రూ. 1,992, కనిష్ఠ ధర రూ. 1,870, ఎస్ఎం రకం క్వింటాకు గరిష్ఠ ధర రూ.3,089, కనిష్ఠ ధర రూ. 2,003 పలికింది. ఆర్ఎన్ఆర్ రకం క్వింటాకు గరిష్ఠ ధర రూ. 2,163, కనిష్ఠ ధర రూ.2,123 పలికింది. రైతులు నాణ్యమైన వరి ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందాలని మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ కోరారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

నడిగూడెం, అక్టోబరు 21 :లయన్స్ క్లబ్ ఆఫ్ ఐ హాస్పిటల్ సూర్యాపేట ఆధ్వర్యంలో మంగళవారం నడిగూడెం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చైర్మన్ దోసపాటి గోపాల్, ఏఓ పటేల్, నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉప్పల రాజేంద్రప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంటి శుక్లాలు, దృష్టి లోపం ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్లు, చూపు తగ్గిన వారికి కళ్లద్దాలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

పాఠశాలల తనిఖీ

నడిగూడెం, అక్టోబరు 21 : మండలంలోని తెల్లబల్లి కాంప్లెక్స్ పరిధిలో గల శ్రీరంగాపురం, చాకిరాల, రత్నపురంలోని పాఠశాలలను తెల్లబెల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి సోమవారం తనిఖీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న ఎస్ఏ-1 పరీక్షల నిర్వహణను పరిశీలించారు. పరీక్షల సమయం ముగియగానే వెంటనే పరీక్ష పత్రాలను మూల్యాంకనం చేసి రిజిస్టర్లలో నమోదు చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని శుభ్రమైన వాతావరణంలో రుచికరంగా చేయాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు తెలిపారు. కార్యక్రమంలో సీఆర్‌పీ నందిగామ రామారావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శారద, పుల్లయ్య, సీహెచ్ వెంకటేశ్వర్లు, బి. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, టి.నరేశ్, ఆర్.రవీందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రంథాలయ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న వంగవీటి రామారావు, పక్కన ఎమ్మెల్యే పద్మావతి, మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి

గ్రంథాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

● ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

● జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా వంగవీటి రామారావు ప్రమాణ స్వీకారం

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 21 : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి అన్నారు. జిల్లా గ్రంథాలయంలో సోమవారం ఎమ్మెల్యే పద్మావతి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సమక్షంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా వంటవీటి రామారావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరి విజ్ఞానాన్ని పెంపొందించడానికి గ్రంథాలయాలు ఉపకరిస్తాయన్నారు. గ్రంథాలయాల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తామని తెలిపారు. గ్రంథాలయాల్లో పుస్తకాలతో పాటు కంప్యూటర్స్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, సాగర్ లెఫ్ట్ కెనాల్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి బాలమ్మతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రంథాలయ ఉద్యోగులు, సిబ్బంది, నాయకులు, పాఠకులు పాల్గొన్నారు.

ఆరోగ్య వివరాల నమోదు పక్కాగా ఉండాలి

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ఆశ కార్యకర్తలకు దినచర్య రిజిస్టర్లను అందిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, అక్టోబర్ 21 : ఆశ కార్యకర్తలు రిజిస్టర్లలో వివరాలను పక్కాగా నమోదు చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం ఆశ కార్యకర్తలకు దినచర్య రిజిస్టర్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు కుటుంబ సర్వేలు, గర్భిణులు, జనన, మరణ వివరాలు, వ్యాధి నిరోధక టీకాలు, సంక్రమిక వ్యాధుల నిర్వహణ తదితర నమోదును ఎప్పటికప్పుడు చేయాలన్నారు. చికిత్స అందించడానికి, తల్లీబిడ్డల సంక్షేమ కార్యక్రమాలు అమలు పరిచేందుకు ఆశ కార్యకర్తలు ఫీల్డ్ సర్వీస్ రిజిస్టర్ ఉపయోపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ కోటాచలం, డాక్టర్లు నజీర్‌తప్సు, అనితారాణి, శ్రీశైలం, మనోహరారాణి, డీపీఓ ఉమ పాల్గొన్నారు.

ప్రజావాణికి 94 దరఖాస్తులు

సూర్యాపేట : ప్రజావాణికి సోమవారం పెద్ద సంఖ్యలో ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో 94 మంది దరఖాస్తులను కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇబ్బంది పడకుండా సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రత్యేక అధికారులు కొనుగోలు కేంద్రాలను నిరంతరం తనిఖీలు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మోతెకు చెందిన రేణుక, బుర్కచర్లకు చెందిన నర్సయ్య, చంద్రయ్య, చివ్వెంల మండలానికి చెందిన ఖాదర్‌కు వికలాంగుల ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు కిషన్, నారాయణరెడ్డి, కోటాచలం, నరింహారావు, శంకర్, లత, అనసూయ, జగదీశ్వర్‌రెడ్డి, సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

● డీఎంహెచ్ఓ కోటాచలం

పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ కోటాచలం

నాగారం, అక్టోబర్ 21 : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోటాచలం సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానలో సాధారణ కాన్పులు జరిగేలా ప్రోత్సహించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని